T MEDIA
టీ మీడియా అనుబంధం
# లహరి
ఆధ్యాత్మిక తెలుగు దినపత్రిక
tmedia.net.in.epaper ఎడిటర్ : శివరాజు శ్రీరమ మంగళవారం 27.01.2026




## 27 జనవరి (మంగళవారం) పంచాంగం

**లహరి, జనవరి 27 ,అధ్యాత్మికం :**
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, మాఘ మాసం, ఉత్తరాయణం, శిశిర ఋతువు కొనసాగుతున్నాయి. అష్టమి తిథి రాత్రి వరకు ఉండి, నక్షత్రం అశ్విని/భరణి ఉండవచ్చు. సూర్యోదయం ఉదయం సుమారు 6:45 నుండి 6:53 గంటల మధ్య, సూర్యాస్తమయం సాయంత్రం 6:00 నుండి 6:20 గంటల మధ్య ఉంటుంది. తిథి: మాఘ మాసం, శుక్ల పక్షం, అష్టమి,నక్షత్రం: అశ్విని/భరణిసూర్యోదయం: 6:45 , సూర్యాస్తమయం : 6:19 ,రాహుకాలం: మధ్యాహ్నం 3:00 నుండి 4:30 గంటల మధ్య, శుభ ముహూర్తం: యోగ్యమైన సమయం ఉదయం పూట ఉంటుంది.

# ఒక్కటైన హిందు, ముస్లింల జంటలు

**లహరి, జనవరి 27 , కల్చరల్ :**
హిందూ- ముస్లింల సోదరభావానికి ఉదాహరణగా మరో అరుదైన సంఘటన వెలుగుచూసింది. ఒకే వేదికపై జరిగిన హిందూ, ముస్లిం జంటల వివాహ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచాయి. హరియాణాలోని సర్వ సమాజ్? కన్యా వివాహ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆ అరుదైన కార్యక్రమం సామరస్యానికి అద్దం పట్టింది. ఆ మహోత్సవం పది కాలాలు గుర్తుండిపోయేలా అంగరంగ వైభవంగా, కనులపండువలా జరిగింది. మరి ఆ విశేషాలేంటో తెలుసుకుందాం రండి.పూర్తి వివరాల్లోకి వెళ్తే, నుహ్? జిల్లా పింగవాన్? పట్టణంలోని 'సర్వ సమాజ్ కన్యా వివాహ సమితి' పింగవాన్ బాగ్ వాలే మందిర్ కాంప్లెక్స్?లో ఐదో సామూహిక వివాహ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఒకవైపు పెవిలియన్ కింద హిందూ సంప్రదాయాల ప్రకారం వేద మంత్రాల సాక్షిగా వివాహాలు జరుగుతండగా, మరోవైపు ముస్లింల ఆచారాల ప్రకారం నిఖా నిర్వహించారు. ఈ దృశ్యం, మేవాట్ ప్రాంతంలోని గంగా-జమున సంస్కృతికి కూడా ప్రాణం పోసింది.

**వివాహంలో సామాజిక సామరస్యం**

సామూహిక వివాహ కార్యక్రమంలో మొత్తం 15 జంటలు వివాహం చేసుకున్నారు. వీరిలో 13 హిందూ, 2 ముస్లిం జంటలు ఉన్నారు. ముఖ్యంగా, అన్ని వివాహాలు పూర్తిగా ఉచితం. అన్ని మతాల ప్రజలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. కన్యాదానాన్ని (బహుమతులు) విరాళంగా ఇచ్చారు. అక్కడి వాతావరణం మొత్తం పరస్పర ప్రేమ, సోదరభావం, ఉత్సాహంతో నిండిపోయింది. సర్వ సమాజ్ కన్యా వివాహ సమితి చేసిన ప్రయత్నం ఆర్థిక ఇబ్బందుల కారణంగా తమ కుమార్తెలకు వివాహం చేయలేకపోతున్న పేద తల్లిదండ్రులకుఒకవరంలానిలుస్తోంది.పదిపే ాను హిందూ జంటలు వివాహం చేసుకోగా, ఇద్దరు ముస్లిం జంటలు వివాహం చేసుకున్నారు. కమిటీ ప్రతి జంటకు 101 పాత్రలు, గ్యాస్ సిలిండర్, ఒక మంచం, కూలర్, ఫ్యాన్, ఇతర గృహోపకరణాలను కట్నంగా అందజేసింది. వివాహ వేడుకను ఆహారం కోసం కూడా అందంగా ఏర్పాటు చేశారు. బాగ్?లోని ఆలయ ప్రాంగణాన్ని కమిటీ ఘనంగా అలంకరించింది. మొత్తం సముదాయాన్ని పండుగ వేదికగా మార్చింది.

**హిందూ-ముస్లిం ఐక్యతకు ఉదాహరణ**

సర్వ సమాజ్ కన్యా వివాహ సమితి అధిపతి పింగవాన్?లోని శేఖర్ మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమం మన గంగా-జమున సంస్కృతిని ప్రోత్సహిస్తాయన్నారు. మేవాట్?లో ఎల్లప్పుడూ హిందూ-ముస్లిం సోదరభావం ఉందని, ఈ భావాన్ని పెంపొందించడం, ఒకరినొకరు గౌరవించుకునేలా చేయడం వారి ప్రయత్నమని చెప్పారు. అందుకే కార్యక్రమాన్ని నిర్వహించినట్టు, ఇది హిందూ-ముస్లిం ఐక్యతకు ఉదాహరణగా నిలిచిందని కొనియాడారు. ఇది చాలా మంచి పని మాత్రమే కాదు, మానవత్వాన్ని స్థాపించే దిశగా అడుగు కూడా అని అన్నారు. వరకట్నం విపరీతంగా పెరుగుతున్న ఈ ప్రాంతంలో, ఇటువంటి కార్యక్రమం మానవత్వానికి ఒక ఉదాహరణ అని చెప్పారు. ఇది ప్రజలకు హిందూ-ముస్లిం అంటే సోదరభావం అనే సానుకూల సందేశాన్ని పంపుతుందని అన్నారు.

**ఉత్సాహంగా వివాహ వేడుక**

మహిళలు, పిల్లలు, వృద్ధులు సామూహిక వివాహ సమావేశంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మేవాట్ ప్రాంతంలో పరస్పర సోదరభావం బలంగా, విడదీయరానిదిగా ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సురేంద్ర సింగ్ పింటు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇబ్రహీం ఇంజనీర్, మనోజ్ సర్పంచ్ పింగవాన్, కమిటీ పోషకుడు సతీష్ అగర్వాల్, అధిపతి శేఖర్ సింగ్లా, కమిటీ సభ్యులు పట్టణంలోని ప్రముఖులందరూ పాల్గొన్నారు. అతిథులందరూ నూతన వధూవరులకు సంతోషకరమైన వివాహ జీవితాన్ని కోరుకుంటున్నారు. కమిటీ సామాజిక ప్రయత్నాలను ప్రశంసించారు.

**ఒకే వేదికపై హిందూ, ముస్లింల పెళ్లి**



మరోవైపు, మహారాష్ట్రలో అనుకోకుండా కురిసిన భారీ వర్షం కారణంగా హిందూ, ముస్లిం మతాలకు చెందిన రెండు వివాహ వేడుకలు ఒకే వేదికపై జరగడం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిపోయింది. పుణెలోని వనవాడీ ప్రాంతంలో ఉన్న ఎస్ఆర్పీఎఫ్ లాన్స్?లో వేర్వేరు మతాలకు చెందిన రెండు వివాహ వేడుకలకు ఏర్పాట్లు చేశారు. అక్కడున్న బ్యాంకెట్? హాల్?లో ముస్లిం జంట రిసెప్షన్? జరుగుతుండగా, ఆరుబయట బహిరంగ వేదికపై హిందూ కుటుంబం పెళ్లి కోసం వేదిక రెడీ చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం హిందూ మతానికి చెందిన సంస్కృతి కవాడే, నరేంద్ర గలాండేల వివాహ వేడుక వద్ద సందడి కొనసాగుతోంది. పెళ్లి వేదికను ఆకర్షణీయమైన పూలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివాహ వేడుక వద్ద అతిథులందరూ గుమిగూడారు. పురోహితుడు కూడా వచ్చి వివాహ వేడుకలోని ప్రధాన ఆచారాలను జరిపించేందుకు సిద్ధమవుతున్నారు.

# ఈ పండ్లతో గుండె పోటుకు చెక్



**లహరి ,జనవరి 27 , ఆరోగ్యం:**
ద్రాక్ష పండ్లు అంటే ఎవరికి ఇష్టం ఉండదు. చిన్న పిల్లల నుంచి పెద్ద వారి వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా, ద్రాక్ష పండ్లను తింటుంటారు. వీటిని తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇవి గుండె పోటు, స్ట్రోక్ వంటి ప్రమాదం నుంచి రక్షిస్తుందంట. ప్రతి రోజూ క్రమం తప్పకుండా వీటిని తీసుకోవడం వలన ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగు పరిచి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుందని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ జావోపింగ్ లి అన్నారు.వారు ద్రాక్ష పండ్లను ప్రతి రోజూ తినే వారిపై అధ్యయనం చేయగా, అందులో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయంట. ముఖ్యంగా ద్రాక్ష పండ్లు తినే వారి ఆరోగ్యం క్రమంగా చాలా మెరుగు పడిందంట. ముఖ్యంగా గుండె సంబంధ సమస్యల ప్రమాదం చాలా వరకు తగ్గిందని వారు తెలియజేశారు. ద్రాక్ష పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండటం వలన ఇవి చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి కారణం అవుతున్నాయని వారు తెలియజేయడం జరిగింది.పరిశోధకులు 21 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల మధ్య ఉన్న కొందరిని సర్వే చేయగా అందులో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయంట. ముఖ్యంగా ప్రతి రోజూ క్రమం తప్పకుండా 40 ద్రాక్షలు తినే వారిలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గడమే కాకుండా, గట్ బ్యాక్టీరియా కూడా మెరుగు పడిందని వారు తెలిపారు.ముఖ్యంగా వీరిలో ఎల్ డివెల్ కొలెస్ట్రాల్ స్థాయిలు దాదాపు ఎనిమిది శాతం వరకు తగ్గిందని, అలాగే శరీరంలోని హనికరమైన కొవ్వులకు ఇదంనంగా పనిచేసే పిత్త ఆమ్లాల స్థాయిలు కూడా 40 శాతానికి పైగా తగ్గినట్లు వారు పేర్కొన్నారు. దీని వలన ప్రతి రోజూ ద్రాక్ష పండ్లు తినడం వలన ఇవి గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వారు సూచిస్తున్నారు.చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించవమే కాకుండా ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియాకు ఇవి దోహద పడుతున్నాయంట. ప్రతి రోజూ ద్రాక్ష పండ్లు తినడం వలన ఇవి గట్ బ్యాక్టీరియాను మెరుగు పరిచి, జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ముఖ్యంగా ఇవి మలబద్ధకం, గ్యాస్ , ఎసిడిటీ వంటి సమస్యలను కూడా తగ్గించడంలో కీలకంగా పని చేస్తాయంట.అందుకే పరిశోధకులు ద్రాక్ష పండ్లను సూపర్ ఫుడ్ అని అన్నారు. ఎందుకంటే, ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అంతే కాకుండా, బరువు నియంత్రణకు, గట్ ఆరోగ్యానికి, కాలేయ ఆరోగ్యానికి ఇవి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా ద్రాక్ష పండ్లు జీవక్రియను పెంచుతాయంట. ఇవి శరీరంలో కేలరీలను బర్న్ చేసి, ఫ్యాటీ లివర్ సమస్య నుంచి మిమ్మల్ని కాపాడుతాయి.

# హనుమంతుని జన్మ వృత్తాంతం

**లహరి, జనవరి 27 ,అధ్యాత్మికం :**

ఆంజనేయ స్వామి (హనుమంతుడు) శివాంశ సంభూతుడు, అంజనాదేవి-కేసరిల పుత్రుడు, వాయుదేవుని ఆశీస్సులతో జన్మించిన గొప్ప రామభక్తుడు. అసాధారణ బలపరాక్రమాలు, బుద్ధి, సిద్ధి కలిగిన హనుమంతుడు సీతాన్వేషణ, లంకాదహనం, సంజీవని పర్వతాల తేవడం వంటి పనులతో రామాయణంలో కీలక పాత్ర పోషించారు. చిరంజీవిగా కొలవబడే ఆంజనేయుడు సకల కార్యసిద్ధిని ప్రసాదిస్తాడు.

**హనుమంతుని జన్మ వృత్తాంతం**

జన్మస్థలం: పురాణాల ప్రకారం, అంజనాదేవి (పూర్వజన్మలో పుంజికస్థల అనే అప్సరస) శాపవశాన వానరకాంతగా జన్మించి, శివుని ఆశీస్సులతో హనుమంతుని కన్నది. హనుమంతుడు అంజనా దేవి కుమారుడు కాబట్టి ఆంజనేయుడు అని, అంజని గుహలో జన్మించాడని ప్రతీతి.బాల్యం :చిన్నతనంలోనే సూర్యుడిని పండు అనుకుని అందుకోవడానికి ఆకాశంలోకి ఎగిరాడు. ఇంద్రుని వజ్రాయుధం తగిలి పడిపోవడంతో, వాయుదేవుడు కోపగించి లోకంలో ప్రాణవాయువును స్తంభింపజేశాడు. దేవతలందరూ వచ్చి బ్రహ్మదేవునితో హనుమంతునికి అసాధారణ శక్తులు, చిరంజీవిత్వం (ఎప్పటికీ జీవించి ఉండేలా) ప్రసాదించారు. రామభక్తి మరియు పరాక్రమంరామాయణం: కిష్కింధలో రాముడిని కలుసుకున్న హనుమంతుడు, ఆజన్మాంతం రాముడికి సేవకుడిగా ఉండిపోయాడు.సీతాన్వేషణ: సముద్రాన్ని దాటి, లంకలో సీతాదేవిని కనుగొని, లంకను దహనం చేసి రాముడికి సీత జాడ చెప్పాడు.లక్ష్మణుని ప్రాణాలు: యుద్ధంలో లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు, హిమాలయాల నుండి సంజీవని పర్వతాన్ని మోసుకొచ్చి లక్ష్మణుని ప్రాణాలను




కాపాడాడు. ఆంజనేయ స్వామి విశేషాలు: పంచముఖ రూపం: రాముడు, లక్ష్మణులను అహిరావణుని బారి నుండి కాపాడటానికి హనుమంతుడు ఐదు ముఖాలతో (హనుమాన్, నరసింహ, గరుడ, వరాహ, హయగ్రీవ) పంచముఖ ఆంజనేయుడిగా అవతరించాడు.సింధూర ధారణ: సీతమ్మ నుదుట సింధూరం చూసి, దేనివల్ల రాముడు సంతోషిస్తాడో అని తన ఒంటినిండా సింధూరం పూసుకున్నాడు. అందుకే స్వామికి సింధూరం ఇష్టం.ఆరాధన: హనుమాన్ చాలిసా పఠించడం, ఆంజనేయ దండకం చదవడం ద్వారా భయాలు, కష్టాలు తొలగిపోతాయని నమ్మకం.

# అశ్వగంధతో 7 ప్రయోజనాలు

**లహరి, జనవరి 21, ఆరోగ్యం ,**

అశ్వ?గంధ?నం తీసుకోవ?డం వ?ల్ల ఎలాంటి అద్భుత?మైన ప్ర?యోజ?నాలం క?లుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.




ఈ-పాస్?పోర్ట్ కోసం దరఖాస్తుఎలాచేయాలి.? లహరి, జనవరి 26, విద్యా: పలు దేశాలు ఎప్పటినుంచో అమలు చేస్తున్న ఈ-పాస్?పోర్ట్ ను ఇటీవల ఇండియా కూడా అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా పాస్?పోర్ట్ జారీ ప్రక్రియ సులభం అవుతుంది. అలాగే.. ఎయిర్ పోర్టుల్లో వేగంగా స్కానింగ్, తనిఖీ చేయడానికి వీలవుతుంది. పాస్?పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఈ-పాస్?పోర్ట్ ను ప్రవేశపెట్టగా ఇప్పటికే ఇండియాలో ఉంటున్న 80 లక్షల మందికి, విదేశాల్లో ఉంటున్న 62 వేల మందికి జారీ చేశారు.

**ఈ-పాస్?పోర్ట్ అంటే ఏంటి..**

ఇది కూడా సాధారణ పాస్?పోర్ట్ లాంటిదే. అయితే, ఇది ఎలక్ట్రానిక్ డివైజ్ ఆధారంగా పని చేస్తుంది. ఈ పాస్?పోర్ట్ బ్యాక్ కవర్లో ఒక చిప్ ఉంటుంది. ఈ చిప్ లో పాస్?పోర్ట్ దారుడి బయోమెట్రిక్ వివరాలు.. అంటే ఫింగర్ ప్రింట్స్, ఫేసియల్ రికగ్నిషన్, డిజిటల్ సైన్ వంటివి ఉంటాయి. పైగా ఈ చిప్ ను ట్యాంపర్ చేయడానికి వీల్లేదు. ఎయిర్ పోర్టుల్లో సాధారణంగా పాస్?పోర్ట్ బుక్ ను పరిశీలిస్తారు. అందులో ఫొటో, సంతకం వంటివి సిబ్బంది తనిఖీ చేస్తారు. వాటిని సరిచూసుకోవడానికి చాలా సమయం పడుతుంది. అయితే, ఈ-పాస్?పోర్ట్ ద్వారా అలా స్కాన్ చేయగానే పూర్తి వివరాలు డిజిటల్ స్క్రీన్ పై ప్రత్యక్షమవుతాయి. దీంతో సంబంధిత వ్యక్తిని పోల్చుకోవడం, స్కానింగ్ చేయడం సులభమవుతుంది. ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ వేగంగా పూర్తవుతుంది. ఈ-పాస్?పోర్ట్ డాక్యుమెంట్ వెనుక భాగంలో ఒక గోల్డ్ కలర్ సింబల్ ఉంటుంది. దీని ద్వారా ఇది చిప్ ఎనేబుల్డ్ పాస్?పోర్ట్ అని గుర్తించవచ్చు.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి**

భారతీయులు ఎవరైనా సరే.. ఈ-పాస్?పోర్ట్ కు కూడా సాధారణ పాస్?పోర్ట్ లాగే దరఖాస్తు చేసుకోవాలి. 36 పేజీల బుక్ లెట్ కోసం రూ.1,500, 60 పేజీల బుక్ లెట్ కోసం రూ.2,000 చెల్లించాలి. దీని దరఖాస్తు కోసం ప్రత్యేక కేటగిరి అంటూ ఏమీ లేదు. ప్రస్తుతం ఈ-పాస్?పోర్ట్ సేవ కొన్ని కేంద్రాల్లోనే అందుబాటులో ఉంది. త్వరలోనే మరిన్ని కేంద్రాలకు ఈ సేవను విస్తరించనుంది. కొత్తగా దరఖాస్తు చేసుకునేవారితోపాటు, రెన్యువల్ చేసుకునేవాళ్లు కూడా ఈ-పాస్?పోర్ట్ పొందొచ్చు.

# జాతరలో డబుల్ కిక్కు

**లహరి, జనవరి 27 ,అధ్యాత్మికం :**

మేడారం మహాజాతర మద్యం వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. జాతరలో మద్యం ప్రియులకు డబుల్? కిక్కు ఎక్కుతోంది. ఎక్కడా లేని విధంగా జాతరలో గిరాకీ ఉండటంతో వ్యాపారులు ఇదే అదనుగా భావించి, రెట్టింపు ధరలకు మద్యాన్ని అమ్ముతున్నారు. వ్యాపారులు సిండికేట్?గా ఏర్పడి ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్? అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతరకు ముందుగా 22 తాత్కాలిక మద్యం దుకాణాల ఏర్పాటు చేసేందుకు ఎక్సైజ్? శాఖ రెండు రోజుల ముందు లైసెన్సులు జారీ చేసింది. తొమ్మిది రోజుల పాటు దుకాణం ఏర్పాటు చేసుకునేందుకు రోజుకు రూ.9 వేల చొప్పున లైసెన్సు ఫీజును వసూలు చేయనుంది. దీంతో మొత్తం 22 షాపుల నుంచి రూ.17.82 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది.రెండు నెలలుగా జాతర పరిసర ప్రాంతల్లో ఎక్సైజ్ శాఖ మద్యం అమ్మకాలకు అనుతినిచ్చింది. కాగా గత రెండు నెల నుంచే జాతర ప్రాంతాల్లో కిరాణం, హోటళ్లు భారీగా వెలిశాయి. ఇందులో మద్యం అమ్మకాలు బహిరంగంగా జరుగుతుండటం ఎక్సైజ్? అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.లైట్? బీర్?కు రూ.180 ధర ఉండగా రూ.250కి పైగా అమ్ముతున్నారు. స్ట్రాంగ్? బీర్? అయితే రూ.250 నుంచి రూ.290 మధ్యలో విక్రయిస్తున్నారు.విస్కీ క్వార్ట్?ర్?పై రూ.50 పెంచి విక్రయిస్తున్నారు. అదేవిధంగా దాదాపుగా అన్ని దుకాణాల్లో మద్యం సీసాల మూతలు తొలిగించి ఇస్తున్నట్లు తెలిసింది. మద్యం వ్యాపారుల తీరుతో చిరు వ్యాపారులు, మందుబాబుల మధ్య నిత్యం ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. అధికారుల కుమ్మక్కు సిండికేట్?గా మారిన వ్యాపారులు జాతరలో అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారు. ఇలాంటి చర్యలను అడ్డుకోవాల్సిన ఎక్సైజ్? అధికారులు టార్గెట్? వేటలో పడ్డారనే విమర్శలు వస్తున్నాయి. మద్యం విక్రయాల జోరును అధికారులు అనుకూలంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు బహిరంగంగానే ఉన్నాయి. వ్యాపారులతో కుమ్మక్కైన అధికారులు ఏ ధరలకు విక్రయించినా పట్టించుకోవడం లేదు. టార్గెట్?ను పూర్తి చేయాలనే ఆంక్షలను ఉన్నతాధికారులు కిందిస్థాయి అధికారులకు, సిబ్బందికి విధించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనినే అదనుగా తీసుకుని మద్యం వ్యాపారులు బెల్ట్? షాపుల నిర్వహకులకు అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారనే విమర్శలున్నాయి. గత రెండు నెలల్లో రూ. 1.40 కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయంటే అసలు జాతరప్పుడు ఏ మేరకు అమ్మకాలుంటాయో ఊహించుకోవచ్చు.భక్తుల రద్దీతో వ్యాపారులకు అధిక లాభం మరోవైపు ఈ మహాజాతరలో పర్యాటకులు, భక్తులు సామగ్రి ధరలను చూసి దిగ్భ్రాంతికి చెందుతున్నారు. వ్యాపారులు జాతరను అదనుగా చేసుకుని వాటర్ బాటిల్? నుంచి మొదలుకొని విడిది చేసే సత్రాల వరకు ఆ ధరలను అమాంతం పెంచేశారు. దేశంలోని నలుమూలల నుంచి భక్తులు వస్తారు. కాగా వారికి సామగ్రి తప్పనిసరి కావడంతో వ్యాపారులు నిర్ణయించిన ధరలకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో చేసేదేంలేక భక్తులు అధికరేట్లకు కొనుగోలు చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు త్వరగా దేవతల దర్శనం చేసుకుని గమ్యస్థానాలకు వెళ్లాలనే ఆలోచన ఉండటంతో వ్యాపారులతో బేరమాడాలనే ఆలోచన చేయడం లేదు. నీళ్లు, కొబ్బరికాయలు, బెల్లం, బొమ్మల ధరలన్నీ సుమారుగా రెట్టింపయ్యాయి. చర్యలు తీసుకోని అధికారులు మరి కొందరు దైవ సన్నిధిలో ఖర్చులకు వెనుకాడకూడదనుకుంటూ చెప్పిన ధరలకే కొనుగోలు చేస్తున్నారు. ఈ మహాజాతర వ్యాపారులకు కలిసొస్తుంది. ఇవన్నీ తెలిసిన అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఈ మేరకు మేడారానికి వచ్చే భక్తులు ముందుగా వెళ్లిన వారి నుంచి సలహాలు తీసుకోవడం మంచిది. పూజా సామగ్రి, ఆహార పదార్థాలు వెంట తీసుకెళ్లడమే మేలు. భక్తులకు కావాల్సిన వస్తువులను ముందుగానే కొనుగోలు చేస్తేనే ఉత్తమం.



# 66 కోట్ల తీర్థాలు... ముక్తిప్రదములు ఏడు



**లహరి, జనవరి 26 ,అధ్యాత్మికం :** పవిత్ర హిందూ గ్రంథాలలో వివరించినట్లుగా, కొండ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి నివాసమైన శేషాచల శ్రేణులలో నివసించే ప్రతిరాయి,చెట్టు,ఇసుకకణం,గాలి,పక్షులు,జంతువులుదైవత్వంతోవ్యక్తమవుతాయి.బ్రహ్మ పురాణం మరియు స్కంద పురాణం ప్రకారం శేషాచల పచ్చని కవర్?లో దాదాపు 66 కోట్ల పవిత్ర తీర్థాలు ఉన్నాయి. ఆ యుగం నుండి నేటి వరకు తిరుమలలోని పవిత్ర తీర్థాలు వాటి పవిత్రత మరియు దైవత్వానికి ప్రసిద్ధి చెందాయి. దాదాపు అన్ని పవిత్ర జల వనరులు అద్భుతమైన ఇతిహాసాలు మరియు మోక్ష కథలను కలిగి ఉన్నాయి. వాస్తవానికి ఈ ఇతిహాసాలు యుగాల నుండి ప్రతిరోజూ లక్షలాది మంది యాత్రికులను ఈ ఆలయ పట్టణానికి నడిపించే చోదక శక్తి

**.ధర్మరతిప్రద తీర్థాలు**

ఈ తీర్థాలలో పవిత్ర స్నానం చేయడం వలన వ్యక్తి నైతిక జీవితాన్ని గడపడానికి వీలు కలుగుతుంది, ఆధ్యాత్మిక క్రమశిక్షణ మోక్షానికి పునాదిగా ఉంటుంది. పురాణాల ప్రకారం ఈ వర్గంలో దాదాపు 1008 పవిత్ర నదులు ఉన్నాయి.

**జ్ఞానప్రద తీర్థాలు**

మనిషి తనకు తానుగా ఉత్తమమైనదాన్ని పొందాలనే తపనలో ఉన్నాడు. జ్ఞానమే జ్ఞానం, జ్ఞానం, ఆత్మపరిశీలన మరియు ధ్యానం యొక్క మార్గం. ఇది తప్పుడు గుర్తింపులను పక్కనపెట్టి, క్రమపద్ధతిలో ప్రయాణించడం ద్వారా మన స్వభావాన్ని లోతుగా అన్వేషించడం కలిగి ఉంటుంది. జ్ఞానప్రద తీర్థాలలో మునక వేయడం వల్ల యాత్రికులకు ఈ జ్ఞాన మార్గం లభిస్తుందని నమ్ముతారు. ఇవి 108 సంఖ్యలో ఉన్నాయి. అవి: మనువు, ఇంద్రుడు, వసు, రుద్ర(సంఖ్యలో 11), ఆదిత్య(సంఖ్యలో 12), ప్రజాపతి(సంఖ్యలో 9), అశ్విని, శుక్ర, వరుణ, జాహ్నవి, కపేయ, కణ్వ, ఆగ్నేయ, నారద, సోమ, భార్గవ, ధర్మ, యజ్ఞ, పసు, గణేశ్వర, భౌమస్వ, జగజ, పరిభద్ర, జగజ, పరిభద్ర, పరిభద్ర బరస్పత్య, కమహర్ష, అజమోద, జనేశ్వర, ఇన్నసిద్ధి, కర్మసిద్ధి, వాత, జెదుంబర, కార్తికేయ, కుబ్జ, ప్రచేతస(10 మంది), గరుడ, శేష, వాసుకి, విష్ణువర్ధన, కర్మకాండ, పుణ్యవృద్ధి, దేవా, ఋణవిమోచన, పర్జన్య, మేఘన, పర్జన్య, మేఘన, సంజ్ఞ గోముఖ, ప్రద్యమ్న, అనిరుద్ధ, పితృ, ఆర్షేయ, వైశ్వదేవ, స్వధ, స్వాహా, అస్తి, ఆంజనేయ, శుద్ధోదక, అస్త భైరవ(8 మంది). అన్నీ కలిపి 108 తీర్థాలు.

**భక్తి-వైరాగ్య ప్రద తీర్థాలు**

ఈ పవిత్ర తీర్థాలలో స్నానం చేయడం వల్ల భౌతిక జీవన విధానం నుండి విముక్తి లభిస్తుందని మరియు భక్తి యోగానికి దారితీస్తుందని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రవాహాల సంఖ్య 68. చక్ర, వజ్ర, విష్వక్సేన, పంచాయుధ, హలాయుడ, నరసింహ, కశ్యప, మన్మధ, బ్రహ్మ, అగ్ని, గౌతమి, దైవం, దేవం, విశ్వామిత్ర, భార్గవ, అస్తవక్ర, దురారోహణ, భైరవ, మేహ, పాండవ, వాయు, అస్తి, మార్కండేయ, వైర లక్ష్మీ, జబాలి, జబాలి శతానంద, సుతీక్షక, వైభాండక, బిల్వ, విష్ణువు, సాళ్వ, శరభ, బ్రహ్మ, ఇంద్ర, భరద్వాజ, ఆకాశగంగ, ప్రచేతన, పాపవినాశన, సరస్వత, కుమారధార, గజ, రుష్యశృంగ, తుంబురు, దశావతార(విష్ణువు యొక్క వివిధ అవతారాల పేర్లతో 10 మంది, సప్తరాశుల పేర్లలో విష్ణువు పేరు 7) సప్తర్షి), గజకోన, యుద్ధసరస్తి.

**ముక్తిప్రద తీర్థాలు**

ముక్తి అంటే మనస్సు యొక్క బంధనాల నుండి ఇంద్రియాలను విముక్తి చేయడం. ఇది జ్ఞానోదయం లేదా భక్తి ద్వారా ఆత్మ యొక్క స్వీయ-సాక్షాత్కార స్థితి. ముక్తిప్రద తీర్థాలలో పవిత్ర స్నానం మనకు మోక్షాన్ని ఇస్తుంది. అవి ఏడు మరియు 66 కోట్ల తీర్థాలలో అత్యంత పవిత్రమైనవిగా పరిగణించబడతాయి ఎందుకంటే అవి ప్రజలకు చాలా సాధ్యమే. నేటికీ, ఈ ఏడు పాయలలో, టిటిడి వార్షిక మూడు పండుగలను ఘనంగా నిర్వహిస్తుంది.స్వామి పుష్కరిణి - ఆలయ పురాణం ప్రకారం స్వామి పుష్కరిణి మొదట వైకుంఠంలో ఉండేది మరియు శ్రీ మహా విష్ణువుకు చెందినది. కలియుగంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సూచనల మేరకు దీనిని గరుడుడు భూమిపై క్రీడా స్థలంగా ఏర్పాటు చేశాడు. ఇది శ్రీ వెంకటేశ్వర ఆలయానికి ఆనుకొని ఉంది. 66 కోట్ల తీర్థాలు కనిపించవు మరియు స్నానం చేయడం సాధ్యం కావు కాబట్టి, స్వామి పుష్కరిణిలో ఒక పవిత్ర స్నానం ఈ తీర్థాలన్నింటిలో స్నానం చేసినందుకు సమానమని నమ్ముతారు.

**గోగర్భం లేదా పాండవ తీర్థం**

వృషభ మాసంలో శుద్ధ ద్వాదశి ఆదివారం లేదా మంగళవారం వచ్చే బహుళ ద్వాదశి రోజు ఈ ప్రవాహానికి శుభప్రదంగా పరిగణించబడుతుంది. నేడు, గోగర్భం తిరుమలలో ప్రధాన నీటి వనరుగా వనిచేస్తుంది. పాపవినాశనం ఆశ్వయుజ మాసంలో సప్తమి తిథితో కూడిన ఆదివారం లేదా ఉత్తరాభాద్ర నక్షత్రం ప్రారంభంలో ద్వాదశి రోజు ఈ కుంభరాశి పండుగకు శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఆకాశగంగ మేషమాసంలోచైత్రనక్షత్రంతోకూడినపౌర్ణమి రోజు పవిత్రమైనదనినమ్ముతారు. సాధారణంగా మార్చి లేదా ఏప్రిల్ నెలలో జరిగే తుంబురు తీర్థ ముక్కోటిని ప్రతి సంవత్సరం టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. 25 వేలకు పైగా యాత్రికులు ఈ వాగు మార్గంలో ప్రయాణించి పవిత్ర స్నానాలు చేస్తారు. మీన మాసంలో ఉత్తర ఫల్గుణి నక్షత్రంతో కూడిన పౌర్ణమి రోజు శుభప్రదంగా భావిస్తారు. కుమారధార కుంభ మాసంలో మాఘ పౌర్ణమి రోజున ఈ తీర్థంలో స్నానం చేయడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. రామకృష్ణ ఇది మకర మాసంలో పౌర్ణమి రోజున వస్తుంది. రామకృష్ణ తీర్థ ముక్కోటి కోసం కూడా యాత్రికులు ప్రతి సంవత్సరం కొండ మార్గంలో నడిచి స్నానం చేస్తారు.

తిరుమల సందర్శించే యాత్రికులు ఈ పవిత్ర నదులలో స్నానం చేయడం వలన తమ పాపాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు.

